## రేపు కల్లెడకు మంత్రి ఎర్రబెల్లి రాక

పర్వతగిరి, జూన్ 19: ఈనెల 21న బుధవారం మండలంలోని కల్లెడలోని భైరవ సమేత ఆంజనేయస్వామి వారి భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు ఆర్డీఎఫ్ అధినేత ఎర్రబెల్లి రాంమోహన్‌రావు సోమవారం తెలిపారు. ఆంజనేయ స్వామి వారి దేవాలయం భూమిపూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

వర్ధన్నపేట, జూన్ 19: మండలంలోని రామవరం గ్రామ ఎంపీటీసీ సభ్యుడు చిలుముల్ల సోమయ్య సతీమణి సోమలక్ష్మీ ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రమేశ్ సోమవారం పరామర్శించారు. స్థానిక నాయకులతో కలిసి రామవరం వెళ్లి ఎంపీటీసీ సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు సర్పంచ్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను విమర్శించే స్థాయి 'కొండా'కు లేదు

**బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకుడు అర్షం మధుకర్**



మాట్లాడుతున్న అర్షం మధుకర్

ఆత్మకూరు, జూన్ 19: సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను విమర్శించే స్థాయి కొండా మురళికి లేదని బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షం మధుకర్ ఎద్దేవా చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరకాలలో కొండా దంపతులను ప్రజలు చిత్తుగా ఓడించగా తూర్పు నియోజకవర్గానికి పారిపోయారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పరకాల ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్ పర్యటన

శాయంపేట, జూన్ 19: మండలంలోని పలు గ్రామాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి మంగళవారం పర్యటిస్తారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా నిర్వహించే విద్యా దినోత్సవంలో ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని మాందారిపేట శివారులోని కేజీబీవీలో అదనపు తరగతి గదులను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం హుస్సేన్ పల్లి గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం గట్ల కనపర్తిలోని పాఠశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే గండ్ర దంపతులు ప్రారంభిస్తారని చెప్పారు.

## వైద్యులు సమయపాలన పాటించాలి

గీసుగొండ, జూన్ 19: వైద్యులు సమయపాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ అన్నారు. సోమవారం పీహెచ్‌సీని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం జాతీయ కార్యక్రమాల నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. అనంతరం వంచనగిరి గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యాశిబిరాన్ని సందర్శించారు. డిప్యూటీ డీఎం హెచ్‌వో గోపాల్‌రావు,వైద్యాధికారి మాధవీలత, ఆయుష్ వైద్యాధికారి రేవత, సీహెచ్‌వో మదుసూధన్‌రెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సంగెం, జూన్ 19: మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5వేల కోట్ల నిధులను కేటాయించాలని మండల అధ్యక్షుడు గజ్జెల శ్రీనివాస్ అన్నారు. సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో మున్నూరు కాపు విద్యార్థుల చదువు కోసం హాస్టళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు రాజు, నరేశ్, రమేశ్, రాజమౌళి, మల్లయ్య, సదానందం పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జన్ను అనిల్ కుమార్

## పనుల్లో నాణ్యత పాటించాలి

కాశీబుగ్గ, జూన్ 19: గ్రేటర్ వరంగల్‌లోని 3వ డివిజన్ పైడిపల్లి మధ్యగూడెంలో గల ఇసాక్‌వాడలో చేపట్టుతున్న అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టాలని బీఆర్ఎస్ నాయకుడు జన్ను అనిల్‌కుమార్ కోరారు. సోమవారం డివిజన్‌లోని పైడిపల్లి, ఆరెపల్లిలో అభివృద్ధి పనులను సందర్శించి పరిశీలించారు. జన్ను అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ ప్రత్యేకంగా అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. మధ్యగూడెంలో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువ పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు వీరయాకుబ్, జన్ను రాంబాబు, కరుణాకర్, రాజు, బాబు, శంకర్, సుబ్బులు, రజనీకుమార్, యాకుబ్, జన్ను సారంగపాణి (జేఎస్పీ) పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు అలవాటు పడొద్దు

**శాయంపేట సీఐ శ్రీనివాస్‌రావు**



జాగృతి ప్రదర్శనలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు

శాయంపేట, జూన్ 19 : యువత డ్రగ్స్‌కు అలవాటు పడొద్దని సీఐ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని మాందారిపేటలో సోమవారం రాత్రి జాగృతి పోలీస్ కళాబృందం ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ కళాజాగృతి సభ్యులు సైబర్ క్రైమ్, రోడ్డుప్రమాదాలు, డయల్ 100, బాల కార్మికులు, బాల్యవివాహాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, గుట్కా, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మూఢ నమ్మకాలు, 4జీ అంశాలపై పాటల ద్వారా నాటిక ప్రదర్శనచేసి అవగాహన కల్పించారు. సీఐ శ్రీనివాసరావు హాజరై ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో మూఢనమ్మకాలను వీడాలన్నారు. కానిస్టేబుల్, సర్పంచ్ మానిక, ఉపసర్పంచ్, ఎంపీటీసీ, జాగృతి కళాబృందం ఇన్‌చార్జి ఏఎస్సై నాగమణి, కళాకారులు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, విక్రం రాజు, చిరంజీవి పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న ఏసీపీ శివరామయ్య, సీఐ

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

పరకాల, జూన్ 19: ప్రతి ఒక్కరూ మొక్కలను బాధ్యతగా నాటాలని ఏసీపీ జూపల్లి శివరామయ్య అన్నారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో పరకాల, పరకాల రూరల్ సీఐతో కలిసి మొక్కలు నాటారు. ఏసీపీ మాట్లాడుతూ మొక్కలు జీవ వాయువును అందిస్తాయన్నారు. మొక్కల విలువ ప్రతి ఒక్కరూ తెలుసుకుని నాటి సంరక్షించాలన్నారు. సీఐలు పుల్యాల కిషన్, శ్రీనివాసరావు, ఎస్సైలు ప్రశాంత్‌బాబు, శివకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాయంపేటలో 'ఉపాధి' ప్రజా వేదిక



ప్రజా వేదికలో నివేదికను వెల్లడిస్తున్న తనిఖీ బృందాలు

శాయంపేట, జూన్ 19: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ బృందాలు నిర్వహించిన తనిఖీలపై సోమవారం శాయంపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజావేదికను అధికారులు నిర్వహించారు. డీఆర్‌డీఏ ఏపీడీ రవి, జిల్లా అంబుడ్స్ మెన్ నాగరాజు, డీపీవో నరసింహారెడ్డి సమక్షంలో సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల వారీగా తనిఖీ నివేదికను వెల్లడించారు. 2021 ఫిబ్రవరి నుంచి మార్చి 2023 వరకు రెండేళ్లలో మండల పరిధిలో జరిగిన ఉపాధి హామీ పనులపై 14వ విడత సోషల్ ఆడిట్ ను నిర్వహించారు. వీఆర్పీలు తనిఖీ నివేదికలో పలుతప్పులు బయటపడ్డాయి. కొన్నిచోట్ల ఉపాధి పనుల్లో క్వాంటిటీ తక్కువగా చేసినట్లు బయటపడింది. కొన్ని వంద రోజులు జరిగిన పనుల్లోనూ తప్పులు బయటపడ్డాయి. ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ నాటిన మొక్కలు చాలా చోట్ల పోయిన పట్టించుకోలేదని వెల్లడించారు. వీటిని తిరిగి నాటాలని సూచించారు. మొక్కల సర్వైవల్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించడం లేదని సూచించారు. కొన్నిచోట్ల మస్టర్లలో కూలీల సంతకాల్లో తేడాలు ఉన్నట్లు తేలింది. రాత్రి 7 గంటల వరకు 18గ్రామాల తనిఖీ నివేదికలు చదివి వినిపించారు. ఆరు గ్రామాలవి అర్ధరాత్రి వరకు కొనసాగాయి. ఏ మేరకు అక్రమాలు జరిగాయో బహిర్గతం చేస్తామని అధికారులు వెల్లడించారు. క్యూసీ శ్రీనివాస్, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి,ఎంపీడీవో అమ్మంచ కృష్ణమూర్తి, ఈజీఎస్ ఏపీవో అనిత, ఈసీ రమేశ్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఏసీపీ కృపాకర్, సీఐ

## మొక్కలను నాటాలి

కరీమాబాద్, జూన్ 19: ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని మామునూరు ఏసీపీ కృపాకర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మామునూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో హరితోత్సవ కార్యక్రమంలోభాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మొక్కలు మానవాళి మనుగడకు ముఖ్యమని అన్నారు. విరివిగా మొక్కలు నాటి భావితరాలకు పచ్చని నగరాన్ని అందించాలన్నారు. హరితహారం మనందరి బాధ్యత అన్నారు. ఎస్సైలు రాజేశ్‌రెడ్డి, కృష్ణవేణి, పర్వతగిరి, మామునూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ కుట్టుమిషన్ల పంపిణీ

హసన్‌పర్తి, జూన్ 19: హనుమకొండ, చీరాల రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని మడిపల్లిలో మహిళలకు సోమవారం ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ చేశారు. ప్రభుత్వం పాఠశాలలో సుమారు వంద మంది విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. క్లబ్ సభ్యులు విజయ్‌కుమార్, చీరాల రోటరీక్లబ్ అధ్యక్షుడు సంద్రసాని సురేశ్, హసన్‌పర్తి మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్, హనుమకొండ రోటరీ క్లబ్ సభ్యులు అంచూరి విజయ్‌కుమార్, రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్ రవీందర్, సతీశ్, ప్రభాకర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.



మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ చేసిన రోటరీక్లబ్ బాధ్యులు

# 'నాగుర్ల' పరామర్శలు

సంగెం, జూన్ 19 : మండలంలోని తీగరాజుపల్లి సర్పంచ్ కర్జుగుత్త రమ–గోపాల్ కుటుంబ సభ్యులను సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. కర్జుగుత్త గోపాల్ తల్లి కర్జుగుత్త ఆగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. సర్పంచ్ కుటుంబ సభ్యులను నాగుర్ల పరామర్శించారు. జెండా రాజేశ్, మోర్తాల చందర్‌రావు, ఇంగ్లే శివాజీ, వీరయ్య, నర్సింగరావు, మల్లన్న, రాములు, గోపాల్, కిషన్‌రావు, లక్ష్మణ్‌రావు, చంద్రయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు: మండలంలోని హౌసుబుజుర్గు, కామారం, గూడెప్పాడ్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబాలను రాష్ట్ర రైతు విమోచన కమిటీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు సోమవారం పరామర్శించారు. హౌసుబుజుర్గులో నిమ్మల సమ్మక్క, గూడెప్పాడ్‌లో స్కూల్ అటెండర్ పరికి గోపాల్, కామారానికి చెందిన లక్కర్సు మల్లయ్యల కుటుంబాలను పరామర్శించారు. గూడెప్పాడ్ మార్కెట్ వైస్ చైర్మన్ గజ్జి విష్ణు,మాజీ మండల కోఆప్షన్ మెంబర్ ఎండీ బాబుమియా (చిరంజీవి), గ్రామశాఖ అధ్యక్షుడు సుమన్, అంకతి రవి, లక్కర్సు లింగమూర్తి పాల్గొన్నారు.



స్వర్గ రథాన్ని బహూకరిస్తున్న చల్ల కుటుంబ సభ్యులు

## దామెరకు స్వర్గ రథం బహూకరణ

దామెర, జూన్ 19: మండల కేంద్రానికి చెందిన చల్ల సమ్మయ్య, చల్ల భగత్ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు స్వర్గ రథాన్ని గ్రామ పంచాయతీకి బహూకరించారు. స్వర్గ రథానికి సంబంధించిన పత్రాలు, తాళంచెవులను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. సర్పంచ్ శ్రీరాంరెడ్డి, కుటుంబ సభ్యులు చల్ల రవి, రాజశేఖర్, కృష్ణ, అశోక్, శ్రీకర్, యాదమ్మ, రమ, పంచాయతీ కార్యదర్శి నరేశ్, ఏఎస్సై రాజు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనుకు పరామర్శ

పరకాల, జూన్19: పరకాల పట్టణ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, 1వ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్‌ల తండ్రి మడికొండ పోచయ్య మృతి చెందగా పరామర్శించారు. పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండి సారంగపాణి, వరంగల్ జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ బొల్లె బిక్షపతి పోచయ్య పార్థివ దేహంపై పూలమాల ఉంచి నివాలు అర్పించారు. మడికొండ శ్రీను, సంపత్‌కుమార్‌ను పరామర్శించారు.

### నడికూడ బీఆర్ఎస్ నాయకులు..

నడికూడ, జూన్ 19: బీఆర్ఎస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, ఒకటవ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ తండ్రి మండికొండ పోచయ్య మృతి చెందగా వారి భౌతికకాయాన్ని సందర్శించి నడికూడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూల మాల ఉంచి నివాళులు అర్పించారు. పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతిరెడ్డి, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, మాదారం పీఏసీఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివారెడ్డి, మచ్చ రవీందర్, పాడి ప్రతాపరెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.